జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం 11 అక్టోబర్ 2026 పేజీలు : 8

## కాసువరం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



8

# గ్లోబల్స్ పూల పండగ

**కూసుమంచి గ్లోబల్ రెయిన్ బోలో ఘనంగా బతుకమ్మ సంబురాలు**

**ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు**

**బతుకమ్మలతో ఆడిపాడిన చిన్నారులు**

**ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ**

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి

గునుగు, తంగేడుల మేళవింపు . కట్ల, చామంతుల వర్ణరంజితం , తీరొక్క పూలతో బతుకమ్మ. చప్పట్లు కొడుతూ చెమ్మక్కలాడగా, గ్లోబల్ రెయిన్ బో స్కూల్ మురిసింది పూల జాతరగా. తీరొక్క పూలన్నీ ఒక్కటయ్యే వేళ. చిన్నారులంతా పరవశించే వేళ. తంగేడు పూల - మిగతా3లో









గైగోళ్ళపల్లి గ్రామంలో

## వీధి కుక్కల బెడద

ఇప్పటికే పలువురికి కుక్క కాటు.

కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్.

## నిరుద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది






ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు

## ఉపశమన సంరక్షణ

యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



సంస్కృతి సాంప్రదాయాలకు, తెలంగాణా ఆడబిడ్డల ఆత్మస్థైర్యా నికి ప్రతీక బతుకమ్మ పండగ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి అన్నారు. తెలంగాణా సాంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని, పువ్వులనే దేవుళ్లుగా భావించే, సంప్రదాయ పండుగ అని తెలియజేసారు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ మొగిలి జానకి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు తెలంగాణా ఆడబిడ్డలు కష్ట నష్టాలను మర్చి పోయి సంతోషంగా జరుపుకునే పూల పండుగని,పూలను సేకరించడం బతుకమ్మ లను పెర్చడం,ప్రతి రోజు బతుకమ్మలను ఆట పాటలతో స్మరిస్తూ ఉండడం మన సంప్రదాయంలో భాగమని తెలిపారు,అలాగే విద్యార్థినిలు తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి,ప్రత్యేక పూజలు చేసి సంప్రదాయ పాటలకు టీచర్స్ మరియు విద్యార్థినిలు నృత్యాలు చేసారు. ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్టెమ్మ మృతికి మట్టా నివాళి



సత్తుపల్లి అక్టోబర్10(ప్రజా జ్యోతి) పట్టణంలోని రాజీవ్ కాలనీకి చెందిన తగరం చిట్టెమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో షరీఫ్,అబ్దుల్లా,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు ఉపశమన సంరక్షణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రపంచ హాస్పిస్, ఉపశమన సంరక్షణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని పాలియేటివ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రామారావు, డి ఎం హెచ్ ఓ.,మాట్లాడుతూ, తీవ్రమైన మరియు ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు శారీరక నొప్పి నుంచి ఉపశమనం కల్పించడంతో పాటు, మానసిక ధైర్యాన్ని అందించడంలో ఉపశమన సంరక్షణ సేవలు కీలక పాత్ర పోషిస్తాయని రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడం, కుటుంబాలకు అవసరమైన సహకారం అందించడం ఈ సేవల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం ఆయన ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌సీడీ సెల్ డీఈఓ నాగేంద్రాచారి, ఎన్.సచినారాయణ, పాలియేటివ్ కేర్ సిబ్బంది అశోక్, సుమలత, సుజాత, నాగమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.అనంతరం, విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని న్యూ విజన్ కళాశాలలో నిర్వహించిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులో



డాక్టర్ డి రామారావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణాదేవి పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా పిఓ డాక్టర్ అరుణాదేవి మాట్లాడుతూ,నేటి యువత, విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆందోళన , నిరాశ వంటి సమస్యలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు సరైన అవగాహన అవసరమని ,మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా,అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవాలని ,మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు చదువులోనూ,వ్యక్తిగత జీవితంలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సోహేల్, ఎన్‌సీడీ సెల్ డీఈఓ నాగేంద్రాచారి,ఎన్.సచినారాయణ, న్యూ విజన్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు రఘునాథపాలెం ముస్తాబు!

### పండుగ ఏర్పాట్లలో నిమగ్నమైన సర్పంచ్ గండు చంద్రయ్య

**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను.రఘునాథపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పండుగను మహిళలు, గ్రామస్థులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా.గ్రామ సర్పంచ్ గండు చంద్రయ్య ఏర్పాట్లపై దృష్టి సారించారు. గ్రామంలో పండుగకు సంబంధించిన పరిసరాల పరిశుభ్రత, బతుకమ్మలను పేర్చుకునే ప్రదేశాల సౌకర్యం, అవసరమైన చోట్ల విద్యుత్తు దీపాలంకరణ, మహిళలు సౌకర్యవంతంగా వేడుకల్లో పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టారు. పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టే దిశగా పనులు కొనసాగుతున్నాయి.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీక. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో గ్రామంలో పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.గ్రామ ప్రజల సహకారంతో పండుగను సంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను






భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

# సాయి మెరిట్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు






**ముదిగొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. తెలంగాణ సంస్కృతిని భావితరాలకు చాటిచెప్పేలా పాఠశాల ఆవరణలో ఈ వేడుకలను కనులపండువగా ఏర్పాటు చేశారు. పాఠశాల అధినేత కందుల శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు జ్యోతి వెలిగించి బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు ఎంతో సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ రకాల రంగురంగుల, సువాసన వెదజల్లే పూలతో అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. విద్యార్థులు స్వయంగా అమర్చిన ఈ పూల బతుకమ్మలు పాఠశాల ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకునేలా చేశాయి. చిన్నారులందరూ సంప్రదాయ వస్త్రధారణతో హాజరై, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను ఎంతగానో అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం, కేరింతలతో పాఠశాల ప్రాంగణమంతా మార్మోగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ కేవలం పూల వేడుక మాత్రమే కాదని, అది తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ తకు, ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయరాని అనుబంధానికి ప్రతీక అని వివరించారు. నేటి ఆధునిక కాలంలో విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను తెలియజేయడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులను క్రియాశీలకంగా భాగస్వామ్యం చేయడం వల్ల వారిలో సృజనాత్మక శక్తి, తోటివారితో ఐకమత్యం, మన సంప్రదాయాల పట్ల సముచిత గౌరవం మరింత పెరుగుతాయని తెలిపారు. పాఠశాల ఆవరణలో పూల బతుకమ్మలతో నెలకొన్న పండుగ వాతావరణం, విద్యార్థుల కోలాహలం చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చివరకు అందరూ కలిసి బతుకమ్మలను సమీపంలోని జలవనరులలో నిమజ్జనం చేయడంతో ఈ బతుకమ్మ సంబరాలు మధుర జ్ఞాపకాల మధ్య ముగిశాయి.

# గ్లోబల్స్ పూల పండగ.

-మొదటిపేజీ తరువాయి

పసుపు పచ్చని కాంతులతో, గునుగు పూల గుత్తుల అందాలతో, మన తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రతిరూపమైన బతుకమ్మ సంబురాలకు పాఠశాల ప్రాంగణం వేదికైంది. కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలతో పాఠశాల మోరుమోగింది. వేడుకలను యూనివర్సిటీ లా కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని కోరారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ప్రకృతి, చెరువులు, మట్టిని ఆరాధించే గొప్ప తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర తీరొక్క పూలతో గౌరమ్మను కొలుస్తూ తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ వేడుక గ్రామీణ జీవన సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. జీవనాధారమైన చెరువులను కాపాడుకుంటూ వాటికి కృతజ్ఞతగా పూలతో బతుకమ్మను తయారు చేసి నిమజ్జనం చేసే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోందన్నారు. 'బతుకు అమ్మ' గా గౌరమ్మను పూజించే బతుకమ్మ పండుగ మహిళలు, చిన్నారుల్లో ఐక్యత, ఆనందం, అనుబంధాలను పెంపొందిస్తుందని తెలిపారు. అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. ఎస్.ఐ దివ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. మహిళల భద్రత విద్యార్థుల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ అందమైన రంగురంగల పూలతో ప్రకృతిలో మమేకమై పేర్చే పూల పండగ బతుకమ్మ అని, దీనిని పండగల మాత్రమే కాకుండా శాస్త్రీయ పరంగా కూడా పూలలో దాగి ఉన్న ఔషధ గుణాలు అన్ని నీటిలోని కాలుష్యాన్ని తొలగించి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయన్నారు. విద్యార్థులకు మన సంప్రదాయాలు, బతుకమ్మ పాటలు, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం




చేసేందుకు బతుకమ్మ పండగ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ప్రసేన్, ప్రగడ శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేసింది. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా'..! 'ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా'..పాటలకు చిన్నారులకు బతుకమ్మలతో ఆడిపాడారు. చిన్నారుల నృత్యాలు ఊర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ఉపాధ్యక్షుడు దువ్వ సాగర్, జర్నలిస్టు జానీ, ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు, నాజియా అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులపాడులో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న చైర్పర్సన్

**సామినేని సుజాత రామనాథం**



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు మధిర మున్సిపాలిటీలో వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఇల్లందులపాడులో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత సంప్రదాయబద్ధంగా వెంపలి చెట్టును నాటి,పసుపు-కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ఈ వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇల్లందులపాడులో జరిగిన ప్రారంభ వేడుకల్లో చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ,వెంపలి చెట్టు ప్రాముఖ్యతను వివరించారు. పురాణాల ప్రకారం రాక్షస సంహారం అనంతరం ఏర్పడిన బూడిద నుంచి పసుపు రంగు గౌరమ్మతో పాటు ఈ వెంపలి చెట్టు ఉద్భవించిందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. అందుకే ఈ చెట్టును సాక్షాత్తు గౌరీదేవి స్వరూపంగా భావించి పూజిస్తామని ఆమె పేర్కొన్నారు.

**మహిళలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

మధిర పట్టణంలో మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలను మున్సిపల్ అధికారులు తక్షణమే పరిశీలించాలని ఆమె ఆదేశించారు. మహిళలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రధానంగా ఆయా కేంద్రాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు,అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు.

**నిమజ్జన ఘాట్లను సిద్ధం చేయాలి**

బతుకమ్మ నిమజ్జన ఘాట్లను పూర్తిగా సిద్ధం చేయాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన వేడుకలు ముగిసే వరకు ప్రత్యేక సిబ్బందిని పర్యవేక్షణలో ఉంచాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో సింగరేణి మండలానికి వ్యవసాయ మార్కెట్ మంజూరు.



**కారేపల్లి, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీలో భాగస్వామ్యమైన సింగరేణి మండలానికి ప్రత్యేక మార్కెట్ కమిటీ(ఏఎంసీ) ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పట్టుబట్టి సింగరేణి మండలానికిప్రత్యేక మార్కెట్ కమిటీని రాబట్టగలిగారు. సింగరేణి మండలంలోని 41 గ్రామ పంచాయతీలు సింగరేణి మార్కెట్ పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ లో పేర్కొన్నారు. సింగరేణి మండలంలో మార్కెట్ ఏర్పాటుతో సింగరేణి మండలంతో పాటు కామేపల్లి మండలాలరైతులు తమపంట ఫలసాయాన్ని అమ్ముకోవటానికి చక్కని అవకాశాన్ని కల్పించినట్లైంది. వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు వివిధ రకాల సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. రైతులు పంటల నిల్వకు సైతం ఇబ్బందులు తీరనున్నాయి. సింగరేణిలో ప్రత్యేక వ్యసాయ మార్కెట్ కు కృషి చేసినవైరా ఎమ్మెల్యేకు మండల రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బనిగండ్ల పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆర్ రవికుమార్ అధ్యక్షతన తెలంగాణ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతితో మమేకమైన ప్రత్యేకమైన పండుగ తెలంగాణ బతుకమ్మ ప్రకృతిలో భగవంతుడు సృష్టించిన పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా కొలుచుకోవడం తెలంగాణ సాంప్రదాయం ఆధునిక యుగంలో సనాతన ధర్మాన్ని పాటిస్తూ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు .

## నిరుద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు,యువత కాంగ్రెస్ అభ్యర్థికి అఖండ విజయం అందించాలి**

**మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత**



**ఖమ్మం / మధిర ప్రజా జ్యోతి** ఖమ్మం--నల్లగొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి విజయం తథ్యమని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మధిర నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత, మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ల యన్నం కోటేశ్వరరావు, బెజ్జం రాజు కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, మండల నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుజాత మాట్లాడుతూ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని తొలి ప్రాధాన్య ఓటుతోనే భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను,యువత,ఉద్యోగుల కోసం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి మద్దతు కూడగట్టాలని సూచించారు.

## గైగోళ్ళపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద .

**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** ఆ ఊరులో చీకటి పడితే చాలు వీధి కుక్కల వీరవిహారం మొదలవుతుంది. రాత్రి పూట ఇంట్లో నుండి వీధుల్లోకి అడుగు పెట్టాలంటే కుక్కల భయం వెంటాడుతుంది. ధైర్యం చేసి బయటకి వెళ్తే అంతే సంగతి. వీధి కుక్కలతో యాతన పడుతున్న ఆ గ్రామం కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామం. ఆ గ్రామంలో చీకటి పడితే బయటకి వెళ్ళాలి అంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి. నిజమే వీధి కుక్కలు విచ్చలవిడిగా గ్రామ వీధుల్లో సంచారం చేస్తూ కనపడిన వ్యక్తులపై, వాహనదారులపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.. ఇదే విషయంపై గత కొంతకాలంగా గ్రామస్తులు గ్రామంలోని వీధి కుక్కల బెడద గురించి స్థానిక సర్పంచికి గ్రామస్తులు విన్నవించుకున్నారు. అయినా ఇప్పటివరకు కనీస చర్యలు తీసుకపోవడంతో ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని జీవిస్తున్నారు.. ఇటీవల గ్రామానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరకు వెళ్లాలని బయటకి వెళ్తే ఆమెపై వీధి కుక్కలు దాడి చేసే ప్రయత్నం చేశాయి.. వెంటనే గమనించిన స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులు ఆమెను వీధి కుక్కల బారి నుండి తప్పించారు. గ్రామంలో చీకటి పడితే చాలు బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామ సర్పంచ్ కి ,పంచాయతీ కార్యదర్శి కి అనేక మార్లు సమస్యను వల్ల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇకనైనా సర్పంచి స్పందించి వెంటనే వీధి కుక్కల బెడద నుండి గ్రామని విముక్తి చేయాలని కోరుతున్నారు.

## షైన్ హైస్కూల్లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**పాటలు, నృత్యాలతో అలరించిన చిన్నారులు**



**బోనకల్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** షైన్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ చిన్నారులు సందడి చేశారు. విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పేలా వేడుకలు సాగాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మొహమ్మద్, ప్రిన్సిపల్ బిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పూల పండుగకు పల్లె పులకింత!



### హస్నాబాద్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

### వేడుకల నిర్వహణకు సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి ప్రత్యేక చొరవ





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో పండుగ శోభ సంతరించుకుంది. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ గ్రామీణ జీవన సంస్కృతిని మరోసారి చాటిచెప్పింది. గ్రామంలో బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగేలా సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామస్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనేలా చొరవ చూపారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు వాటి విశిష్టతను తెలియజేయడంలో ఇటువంటి వేడుకలు కీలకమని గ్రామస్థులు పేర్కొన్నారు. పల్లె సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలు గ్రామీణ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతోపాటు, మన సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటిచెప్పాయి. హస్నాబాద్‌లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు గ్రామస్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

## గాయపడిన సీనియర్ విలేకరి బలరాంకు ఎమ్మెల్యే పరామర్శ



**కల్లూరు, అక్టోబర్ 10 : ప్రజా జ్యోతి** ప్రమాదవశాత్తు గాయపడి ఖమ్మంలోని పి వి ఎన్ కె ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ విలేకరి కొప్పవరపు బలరామును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే బలరాం ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని ఆయనకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బలరాంకు ధైర్యం చెప్పే మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు సీనియర్ నాయకులు గోవింద శ్రీను బుక్క కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ నగర్‌లో నిష్పక్షపాత సర్వే నిర్వహించాలి

### రాజకీయ జోక్యాన్ని నివారించి పేదలకు న్యాయం చేయాలి: సీపీఎం



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**

రఘునాథపాలెం: పువ్వాడ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో పేదల భూములు, స్థలాలకు సంబంధించిన సమస్యలపై అధికారులు సమగ్రంగా, నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సీపీఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్వేలో రాజకీయ జోక్యాన్ని నివారించి పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సర్వేలో తేలిన తప్పులను క్యాంపు కార్యాలయంలో సరిచేస్తామంటూ కొందరు అధికార పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. పేదల నుంచి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి, నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుని బాధిత పేదలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు కూచిపూడి నరేష్, వార్డు సభ్యులు కే. నవీన్ కుమార్, కొము రాంబాబు, సురేందర్, మండల నాయకుడు కే. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**



**బోనకల్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా భావించే పండుగ అయిన బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డలకు, అదేవిధంగా బోనకల్ మండల ఆడపడుచులకు బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకున్నదని తెలిపారు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి ఐక్యతకు దర్పణంగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు పట్టణాలు, కులమత భేదం లేకుండా మహిళలతో, పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలు ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రకృతిని దైవంగా భావించే ఈ పూల పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో సరికొత్త వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలను, అష్టైశ్వర్యాలను తీసుకురావాలని ప్రార్థించారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కోలాటాలు, డీజే నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక భావాలు ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని గౌరవించడం, సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించడం, మన పూర్వీకుల సంప్రదాయాలను భావితరాలకు అందించడం బతుకమ్మ పండుగ ప్రధాన ఉద్దేశమని ఈ వేడుకలు చాటిచెప్పాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మని విద్యార్థులు సాంప్రదాయాల్ని కాపాడాలని విద్యార్థుల్లో చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి. ఆటపాటలతో, ఆనందోత్సాహాలతో సాగిన ఈ బతుకమ్మ సంబరాలు విద్యార్థుల్లో సోదరభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని విద్యార్థుల ఉత్సాహం, సంప్రదాయాల పట్ల వారికున్న అభిమానం ఈ వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయని. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించిన ఈ బతుకమ్మ సంబరాలు కళాశాలలో మధురమైన జ్ఞాపకంగా నిలుస్తాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ సభ్యులు మిర్యాల శ్యాంప్రసాద్ కళాశాల ఇంచార్జ్ భూక్య గోపి నాయక్ అధ్యాపకులు గద్దల శ్రీనివాసరావు ఆకుల రవి గద్దల సత్యనారాయణ ఐలూరు శ్రీనివాసరెడ్డి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దూసుకుపోతున్న బీఆర్‌యస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

## వెనుకబడ్డ కాంగ్రెస్, బిజెపి ప్రచారం

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బంక మల్లయ్య

**ముదిగొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి )** వరంగల్- ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు చేర్పింపు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందంజలో ఉంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఓట్లు చేర్పించే కార్యక్రమంలో వెనక పట్టు పట్టారు అదేవిధంగా నియోజకవర్గాలు జిల్లా స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసే దానిలో బీఆర్ఎస్ ముందంజలో ఉంటే మిగతా పార్టీలు వెనకంజలో ఉన్నారు. గత నెల 28 నుండి ప్రారంభమైన ఓట్ల ప్రక్రియ 13 రోజులుగా ఇప్పటికి 40% ఓట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో చేర్పించినట్లు సమాచారం జిల్లాస్థాయి మరియు నియోజకవర్గాల వారిగా స్థాయి సమావేశాలు నిర్వహించి ముందంజలో ఉంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఇంకా ఆ పనిలో లేరు. ఖమ్మంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయిలో సమావేశాలు ప్రారంభించారు బీఆర్ఎస్ మండల స్థాయి సమావేశాలు నియోజకవర్గ స్థాయి లో దాదాపుగా పూర్తి చేసుకున్నారు ఉదాహరణకు ముదిగొండ మండలంలో 2100 ఓట్లు గతంలోఉండగా ఇప్పటికీ వెయ్యి ఓట్లు పైగా ఆన్లైన్ పూర్తయ్యాయని అధికారిక సమాచారం అందులో 80% బీఆర్ఎస్ పార్టీ ఓట్లు ఉన్నాయి క్షేత్రస్థాయిలో కిందికి దిగి ఓటర్లను ఓట్లు చేర్పించుకోమని పార్టీ నాయకులు కార్యకర్తలు ఇండ్లకు వెళ్లి అడుగుతున్నారు కాంగ్రెస్ బిజెపి పార్టీలా ఆ ఊసే లేదు. గత ఉప ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి అందరికీ సుపరిచితుడే గత నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాలను మూడు జిల్లాలో నిర్వహించారు దాదాపుగా ఆయన అభ్యర్థిత్వమే ఈసారి ఖరారు కానుంది నియోజకవర్గంలో మొత్తం 4,30,000 ఓట్లు ఉండగా 36 నియోజకవర్గాలలో ప్రాతినిధ్యం ఉన్న ఈ ఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకంగా బీఆర్ఎస్ పార్టీ తీసుకుంది ! అనధికారికంగా అభ్యర్థి ఆయా సమావేశాలలో పాల్గొనడంతో పాటు ఉపాధ్యాయ మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అంగన్వాడి ఆశ తదితరంగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులై ఓట్లకు అర్హతున్న వారిని మార్నింగ్ వాక్ పేరుతో వివిధ సమ్మేళనాల పేరుతో కలుస్తున్నారు సోషల్ మీడియా ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టా తదితర మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు బీఆర్ఎస్ వారియర్ ఫర్ కార్ పేరుతో ఇప్పటికే ఆయా జిల్లాలో గ్రూపులను క్రియేటివ్ చేసి విశేష స్పందన తో దూసుకు వెళ్తున్నారు వాట్సాప్ ఫోనుకు ప్రతిస్పందనగా అభ్యర్థి స్వయంగా మాట్లాడుతున్నారు అతి త్వరలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడనున్నారు ఎప్పటికప్పుడే పరిస్థితి తెలుసుకొని ముందుకు వెళ్లేందుకు పార్టీలో పనిచేసే



నాయకత్వం కేడర్ తదితరులు ఈ ఎన్నికనుండేగుర్తించాలని పార్టీ భావించింది ఈ రకమైన పోటీ తత్వంతో ఈ నియోజకవర్గంలో అభ్యర్థి విజయానికి అనేక వ్యూహం ఎత్తుగడలతో పార్టీ ముందుకు దూసుకొనివెళుతుంది. ఓట్ల చేర్పింపు ప్రక్రియ నవంబర్ 6 చివరి కావడంతో ఇక సగం రోజులే ఉన్నాయి మిగతా సగం ఓట్లతో పాటు కొత్త ఓట్లపై దృష్టిని సారించి వరంగల్ ఖమ్మం నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎన్నికలులో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి బతుకమ్మ ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలు దోహదపడతాయని పార్టీ ఆ రకంగా ముందుకు వెళుతుంది గతానికంటే ఈ ఎన్నికల్లో డబుల్ ఓట్లు పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు ఒకపక్క హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్నిక కూడా 40 నియోజకవర్గాల పైగా ప్రాతినిధ్యం ఉంది ఏది ఏమైనా ఒక మినీ అసెంబ్లీ ఎన్నికల ప్రవాహం కొనసాగనుంది ఈ జన్-జీ యుగంలో బీఆర్ఎస్ పై చేయి ఉంది మీరు సైతం ఆయా గ్రామాలలో విస్తృతంగా ఆన్లైన్లో ఓట్లు చేర్పించి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి తోడ్పాటు నిచ్చి కెసిఆర్ కి బహుమతి ఇవ్వాలని కోరుకుందాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బంక మల్లయ్య అన్నారు.

# శ్రీకృష్ణ దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం...

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక..**

**ప్రకృతిని, పూల అందాలను ఆరాధించే విశిష్టమైన పూల పండుగ బతుకమ్మ తొమ్మిది రోజుల పాటు వేడుకలు నిర్వహణ..**

**బతుకమ్మ సంబరాలు ప్రారంభించిన పెద్ద గొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ....**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 12వ డివిజన్ శ్రీకృష్ణ దుర్గ భవాని ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలోశనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు, యువత చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో వేడుకలను నిర్వహించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. వివిధ రకాల సహజసిద్ధమైన పూలతో బతుకమ్మ లలను పేర్చి, వాటిని పూజిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మను ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా,పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందని, తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించే గొప్ప వేడుక అని తెలిపారు.తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల నిర్వహణ ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జ బతుకమ్మ సంబరాలను నిర్వహించ నున్నట్లు కమిటీ వారు తెలిపారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన సంబరాలు రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ,ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని గ్రామ పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో చప్పిడి గోవిందరావు, పొదిల తిరుపతిరావు, పొదిల సతీష్, పొదిల రాంబాబు, చప్పిడి తిరుపతిరావు, మొరిమేకల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు.

**కేవీ పాఠశాలలో అలరించిన బతుకమ్మ ఆటపాట.**




**కారేపల్లి, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రత్యేక సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగలో భాగంగా శనివారం మొదటి రోజును ఎంగిలి పూల బతుకమ్మ ను ఆశ్వయుజ మాసం పాడ్యమికి ముందు వచ్చే మహాలయ అమావాస్య (పెత్తర అమావాస్య) రోజున ప్రారంభమవుతుంది. ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను సింగరేణి మండలం లో మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది, సంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.పూల పండుగ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని కె.వి ఇంగ్లీషు మీడియా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భక్తిభావంతో నిర్వహించారు. అనంతరం శోభాయాత్రగా తరలివెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో విద్యాలయ కరస్పాడెంట్ వాంకుడోత్ కోటేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక**

**ప్రకృతిని, పూల అందాలను ఆరాధించే విశిష్టమైన పూల పండుగ బతుకమ్మ తొమ్మిది రోజుల పాటు శాఖల వారీగా వేడుకల నిర్వహణ**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను వ్యవసాయ, మార్కెటింగ్, ఇతర సంబంధిత శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ లను పేర్చి, సంప్రదాయ పాటలతో వేడుకలను నిర్వహించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. వివిధ రకాల సహజసిద్ధమైన పూలతో బతుకమ్మ లలను పేర్చి, వాటిని పూజిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని ఉద్యోగులు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మను ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా,పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందని, తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించే గొప్ప వేడుక అని తెలిపారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల నిర్వహణ ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు నిర్దేశించిన శాఖల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోజుల వారీగా బతుకమ్మ వేడుకల నిర్వహణ బాధ్యతలను వివిధ శాఖలకు కేటాయించినట్లు తెలిపారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన సంబరాలు రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ,ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని వివరించారు. పర్యావరణ హితంగా వేడుకలు నిర్వహించాలి.బతుకమ్మ వేడుకల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, సహజసిద్ధమైన పూలు, పర్యావరణహిత వస్తువులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. చెరువులు,నిమజ్జన ఘాట్ల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, బతుకమ్మ పండుగను సంప్రదాయ వైభవంతో, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం చేపట్టిన బతుకమ్మ వేడుకల్లో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, కలెక్టరేట్ కేర్ టేకర్ వెంకన్న, అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## “రెండు స్వర్ణాలతో మెరిసిన చికిత”

**“యువ ఆర్చర్‌ను సన్మానించిన బండారు దత్తాత్రేయ”**

**ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలు**

**2025 ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లోనూ ప్రతిభ**

**సుల్తానాపూర్ యువతికి అంతర్జాతీయ గుర్తింపు**

**రెండు స్వర్ణాలతో దేశానికి కీర్తి తెచ్చిన ఆర్చర్ చికిత**

**యువ క్రీడాకారిణి తనిపర్తి చికితకు బండారు దత్తాత్రేయ సన్మానం**

**హైదరాబాద్:** అంతర్జాతీయ స్థాయిలో ఆర్చరీ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించిన యువ క్రీడాకారిణి తనిపర్తి చికితను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని రాంనగర్‌లో ఉన్న తన నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన చికిత ఇటీవల జరిగిన 2026 ఆసియా క్రీడల్లో కాంపౌండ్ ఆర్చరీ మహిళల జట్టు, మిక్స్‌డ్ జట్టు విభాగాల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అంతేకాకుండా, 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్‌కు తొలి ఒలింపిక్ కోటా సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2025లో జరిగిన వరల్డ్ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-21 వ్యక్తిగత విభాగంలో ప్రపంచ టైటిల్ సాధించిన తొలి భారతీయ మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా చికిత రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న యువ క్రీడాకారిణిని ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 11వ తేదీ నుండి కట్ట మైసమ్మ దేవాలయ శరన్నవరాత్రి ఉత్సవాలు

**హైదరాబాద్ :** లోయర్ ట్యాంక్ బండ్ తనకాల కట్ట మైసమ్మ దేవాలయ శరన్నవరాత్రి ఉత్సవాలను 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు సాత్విక్ శర్మ విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా దేవి శరన్నవరాత్రులను ఘనంగా జరుపుకోనున్నట్టు పేర్కొన్నారు ఈ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమానికి పలువురు మంత్రులు, ప్రముఖులు రానున్నట్లు తెలిపారు. భక్తులు ఇక్కడకు అధిక సంఖ్యలో వస్తారని వారికి అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్టు స్పష్టం చేశారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రతిరోజు ఒక్కో దేవత రూపంగా అలంకరించడం జరుగుతుందని వివరించారు. చివరి రోజు అమ్మవారి అలంకరణ మహిషాసుర మర్దినిగా ప్రత్యేకంగా అలంకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## చాదర్‌ఘాట్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం..

## మహిళ మృతి

**హైదరాబాద్ :** మలక్‌పేటలోని డీ-మార్ట్ సిగ్నల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్‌బీనగర్‌కు చెందిన బి. లావణ్య (25) తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనం నంబర్ టీజీ 09 ఈఈ 2709పై ఎల్‌బీనగర్ నుంచి చాదర్‌ఘాట్ వైపు వెళు తుండగా, డీ-మార్ట్ సిగ్నల్ వద్ద బైక్ అదుపుతప్పి ఇద్దరూ రోడ్డుపై పడిపోవడం జరిగింది. ఈ క్రమంలో లావణ్య అదే మార్గంలో వెళ్తున్న ఏపీ 39 జెడ్ 0361 నంబర్ గల బస్సు వెనుక చక్రాల కింద పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి. సమాచారం అందుకున్న చాదర్‌ఘాట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని,ప్రమాదానికి సంబంధించి బస్సు, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది.

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో కదం తొక్కిన గులాబీ శ్రేణులు.

**సూర్యాపేట:** జిల్లా ఏర్పడి 10 వసంతాలు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు నుండి కొత్త బస్టాండ్ వరకు 2కె రన్ నిర్వహించి, జిల్లాను ఏర్పాటు చేసిన కేసీఆర్ కి బీఆర్ఎస్ కార్యకర్తలు, పట్టణ ప్రజలు, యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు డా. గాదరి కిశోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దీపికా యుగంధర్ రావు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, నంద్యాల దయాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు సూర్యాపేట, తుంగతుర్తి, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.

## ఎత్తం నరసింహ మృతికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం.

**వనపర్తి :** వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కురుమూర్తి తండ్రి ఎత్తం నరసింహ మృతి పట్ల మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. నరసింహ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,సూర్యవంశం గిరి, చిట్యాల రాము,సర్పంచ్ శోభ కృష్ణ,అరుణ్ యాదవ్, దొడ్డ యాది, తప్పెట అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాల వివరాలు ఇవే !

**విజయవాడ :** స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలకు సంబంధించిన గణాంకాలు ఇలా ఉన్నాయి. కార్పొరేషన్ మేయర్లకు సంబంధించి మొత్తం 17 స్థానాల్లో 6 స్థానాలను బీసీలకు కేటాయించారు. ఇది 35.29 శాతంగా ఉంది. అలాగే 106 మున్సిపల్ చైర్మన్ స్థానాల్లో 35 స్థానాలు, 3,884 మున్సిపల్ వార్డుల్లో 1,273 వార్డులను బీసీలకు కేటాయించారు. జిల్లా పరిషత్ చైర్మన్లకు సంబంధించి మొత్తం 28 స్థానాల్లో 7 స్థానాలు బీసీలకు కేటాయించగా, 661 జెడ్పీటీసీ స్థానాల్లో 152 స్థానాలు, 661 ఎంపీపీ స్థానాల్లో 152 స్థానాలు బీసీలకు దక్కాయి. అదేవిధంగా 9,913 ఎంపీటీసీ స్థానాల్లో 2,400 స్థానాలను బీసీలకు కేటాయించారు.

## ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో అధికార పార్టీకి షాక్

**హైదరాబాద్ :** తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో అధికార పార్టీకి ఎదురు దెబ్బ తాకింది. స్వయానా రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ హామీల వర్షం కురిపించినా, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ప్రచారం చేసినా, ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన కూటమిని లైట్ తీసుకున్నారు. శుక్రవారం న్న జరిగిన తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) కూటమి ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ మద్దతిచ్చిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యుయూ), స్టాఫ్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ (ఎస్డబ్ల్యుయూ) కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కానీ, అనుబంధ కార్మిక సంఘం కానీ ఎవరికి మద్దతు ఇవ్వలేదు. బడా నేతలు ప్రచారం చేసినా కూడా గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి చుక్కెదురవ్వడం ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది.

## కాసువరం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కాశవరం గ్రామం సర్పంచ్ షేక్ ఫాతిమాబి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం తెలిపారు. తన స్వగృహంలో శనివారం రాత్రి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను తమ కుటుంబం గత 20 సంవత్సరాల నుండి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విధేయుడు విధేయులుగా ఉన్నామని గతంలో పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయామని పార్టీని వేడకుండా పార్టీలోనే కొనసాగామని తెలిపారు గత గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామం లోని అన్ని పార్టీల నాయకులు కలిసి తనకు పూర్తి మద్దతు ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించారని తెలిపారు తాను సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి గ్రామంలోని కొంతమంది కాంగ్రెస్ నాయకులు తనకు సహకరించక పోగా అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆవేదన చెందారు గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీలోని మరొక వర్గం తనను పనులు చేయకుండా ఆటగిస్తూ పనులకు ఆటంక కలిగిస్తున్నారని ఆమె తెలిపారు ఈ విషయాన్ని మండల స్థాయి కాంగ్రెస్ నాయకులకు ఎన్నోసార్లు చెప్పినా కూడా పట్టించుకోలేదు తెలిపారు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో సంక్షేమ పథకాలు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తుంటే మిగిలిన కాంగ్రెస్ నాయకులు అడ్డదగులుతూ తనకు సహకరించడం లేదని అన్నారు ఇదే విషయాన్ని గ్రామ అధ్యక్షుడు నుంచి మండల అధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామ కాంగ్రెస్ నాయకులకు తెలిపిన ఫలితం లేకపోవడంతో ఆవేదనతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు

## బేబీ రుక్సానా ఆరోగ్యంపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా

**సికింద్రాబాద్ :** గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఉషారాణి గారితో మంత్రి ఫోన్లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు పాప పుట్టినప్పుడే నీలోఫర్లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు. ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో 3 నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు. పాపకు చికిత్స విషయంలో ఎలాంటి సమస్య లేదన్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. కుటుంబ కలహాలు, ఆర్థిక పరిస్థితుల వల్లే రుక్సానా తల్లి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నదని ఉషారాణి తెలిపారు. కుటుంబ పరిస్థితులు, సరియైన ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాప తల్లి మంత్రి కార్యాలయ అధికారులకు తెలిపారు. భర్త వదిలేసి వెళ్లిపోయాడని, అద్దె ఇంట్లో ఉంటూ, దొరికిన పని చేసుకుంటూ తానే ఇద్దరు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె కోరగా, ఈ విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించారు.